# అక్టోబర్ పత్ర పుష్పము

నిమిత్త టీచర్లు మరియు బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులందరికీ మధుర స్మృతిపత్రము. (14-9-16)

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాకు అతి అల్లారుముద్దు పిల్లలు, సదా సైలెన్స్ శక్తి ద్వారా క్షణకాలములో మూడు లోకాలను తిరిగేవారు, సమయము మరియు సంకల్పముల ఖజానాలను ఎకానమీ చేసే నిమిత్త సేవాధారీ టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులందరూ ఈశ్వరీయ స్నేహ సంపన్న మధుర స్మృతిని స్వీకరించండి.

మధురమైన, ప్రియమైన బాప్‌దాదా సమయానుసారంగా విశ్వములో నలువైపుల శాంతి కిరణాలను వ్యాపింపచేసేందుకు, శాంతి అనుభూతిని చేసే మరియు చేయించేందుకు విశేషమైన సూచనను ఇచ్చారు. పిల్లలూ, ఇప్పుడు మీరు మీ సేవాస్థానాన్ని "శాంతికుండము"గా తయారుచెయ్యండి అని బాబా అంటారు. ఈ శాంతి శక్తి ద్వారా మరుభూమిలో కూడా పచ్చదనాన్ని తీసుకురావచ్చు. కఠినమైన పర్వతము నుండి కూడా నీటిని రప్పించవచ్చు. కనుక మా మధురమైన సోదరీ సోదరులారా, చెప్పండి, ఈ సర్వ శ్రేష్ఠ శక్తి యొక్క అనుభవమును ప్రతిరోజూ చేస్తున్నారు కదా!

నేను మాట్లాడుతున్నప్పుడు నాకు ఏమనిపిస్తుందంటే ఈ సైలెన్స్ శక్తి ద్వారా బాబా నుండి సకాష్ ఏదైతే లభిస్తూ ఉందో, అదే నన్ను నడిపిస్తూ ఉంది. ఉదయం నుండి రాత్రి వరకు బాబా నాకు వేరే ఏ సంకల్పములనూ నడిపించరు. వెయిట్ అండ్ సీ అని బాబా అంటారు. మీ అందరిపట్ల కూడా నాకు ఇదే భావన ఉంటుంది – మీరందరూ ఇలా అతీతంగా అయ్యి బాబా నుండి వచ్చే ప్రేమతో కూడిన సకాష్ కరెంట్‌లా పని చేస్తూ ఉండాలి, దీని వలన అశరీరులుగా అవ్వటము సహజమైపోవాలి. మామూలుగా కూడా వైరాగ్యము లేకుండా త్యాగము ఉండదు మరియు త్యాగము ఉన్నట్లయితే తపస్య కూడా ఉంటుంది. త్యాగము అనగా ఎవరిపైనా ఆకర్షణ లేకుండా ఉండటము. సత్యంగా ఉండాలి, సహయోగులుగా ఉండాలి, ఆకర్షణ ఉండకూడదు, ఈ చెకింగ్ చేసుకోవాలి. ఈ కర్మేంద్రియాల ద్వారా రోజంతా సేవ జరుగుతూ ఉన్నాగానీ అతీతులుగా మరియు ప్రభువుకు ప్రియులుగా అయ్యే ఈ ఒక్క విషయమే తిరుగుతూ ఉండాలి.

ఇప్పుడు వర్తమాన సమయములో వాచా సేవ గురించి బాబా అంతగా చెప్పరు ఎందుకంటే మాటల ద్వారానైతే ఎదుటివారు వింటారు, కానీ మనసాసేవ ద్వారా వేల మైళ్ళ దూరములో ఉన్నవారు కూడా వింటారు, ఇందుకొరకు మనము ఒక్కరికి చెందినవారము, ఒక్కరు అన్న ఈ పాఠము పక్కాగా ఉండాలి. భృకుటి మధ్యలో విలక్షణమైన నక్షత్రము మెరుస్తూ ఉంది. ఈ ఆత్మ ఏదైతే మెరుస్తూ ఉందో అది విశ్వములోని ప్రతి మూలకు చేరుకుంటుంది అన్న ఈ ఫీలింగ్ ప్రతి ఒక్కరికీ ఉండాలి.

రాజయోగము ద్వారా మనము రాజ్యమును పొందుతున్నాము, దీనికన్నా ముందు బాబా హృదయ సింహాసనము మనకొరకు ఉంది. మన హృదయములో బాబా, బాబా హృదయములో మనము. బాబా మనసు తెరిచి చూసినట్లయితే అక్కడ నేను ఉంటాను. అది చాలా మంచి స్థానము. మనోభిరాముని మనసులో మనము ఉంటాము, కనుక సుఖము, శాంతులతో, ధైర్యము మరియు సత్యతల ద్వారా చాలా మంచి సేవ జరుగుతూ ఉంది. ఓర్పు వహించు మానవా, సుఖపు రోజులు వచ్చేది ఉంది అని మొదటగా మనసుకు అర్థం చేయించాలి. ఓర్పుకు ఫలము చాలా మధురంగా ఉంటుందన్నదానిని నేను చూసాను. ఒకవేళ ఏ కొంచెమైనా అధైర్యపడినట్లయితే, అనగా హర్రీ, వర్రీ, కరీ అన్నట్లుంటే ఆ జీవితము ఎందుకూ పనికిరాదు. ఇందుకొరకు దేహము మరియు దేహము యొక్క అన్ని సంబంధాల నుండి అతీతంగా మరియు బాబాకు ప్రియమైనవారుగా అయినట్లయితే జీవితము ఒక ఉదాహరణగా, ఒక శ్యాంపుల్‌గా కనిపిస్తుంది.

ఇప్పుడు ఏమైనాగానీ, బాబా మన శిక్షకుడు మరియు రక్షకుడు కూడా. మనము ఆ శిక్షణలను జీవితములోకి తీసుకురావాలి, బాబా, ఇప్పటివరకు మాయ వస్తూ ఉంది, నేనేం చేసేది? అని ఇలా ఎప్పుడూ అనకండి. ఇప్పుడైతే మాయ నీడ కూడా పడకూడదు. పరీక్షలనే మబ్బులు వచ్చినాగానీ, మనము భయపడేవారిమి కాము, ఎవరైతే బలహీనురుగా ఉంటారో వారే భయపడతారు.

ఇకపోతే, మన మధురమైన మోహినీ బహన్ బేహద్ సేవల నిమిత్తంగా అడ్వాన్స్ పార్టీలోకి వెళ్ళిపోయారు, లండన్‌లో మాకు అన్ని సమాచారాలు వస్తూ ఉన్నాయి. వీరు ఎంతటి భాగ్యవంతమైన ఆత్మగా ఉన్నారు , వీరు సాకారములో మమ్మా, బాబా మరియు దీదీల పాలనలో పాలింపబడింది మరియు దాదీలందరికీ కుడిభుజంగా అయ్యి దేశ విదేశములలో చాలా మంచి సేవల ప్రభావమును వేసారు. అచ్ఛా –

ఇప్పుడు త్వరగానే మీ అందరితో మధువనములో సమ్ముఖముగా మిలనము చేస్తాము. అందరికీ ప్రియస్మృతులు

ఈశ్వరీయ సేవలో

జానకిదాదీ.

అవ్యక్త ప్రేరణలు

“పవిత్రతా పునాదిని దృఢంగా చేసుకోండి”

1. “సంపూర్ణ పవిత్ర భవ” – సంగమయుగములో బాప్‌దాదా పిల్లలందరికీ మొట్టమొదటగా ఈ వ్రతాన్ని ఇచ్చారు. పవిత్రతా వ్రతము అంటే కేవలము బ్రహ్మచర్య వ్రతమే కాదు కానీ బ్రహ్మాబాబా సమానంగా ప్రతి మాటలో పవిత్రతకు చెందిన వైబ్రేషన్‌లు ఇమిడి ఉండాలి. ప్రతి సంకల్పములో పవిత్రత యొక్క మహత్వము ఉండాలి. ప్రతి కర్మలో, కర్మయోగి జీవితపు అనుభవము ఉండాలి – బ్రహ్మచారి నుండి బ్రహ్మాచారి అని వీరినే అంటారు.

2. పవిత్రతయే మహానత, ఇదే యోగీ జీవితమునకు ఆధారము. సంకల్పములలో కూడా ఏ విధమైనటువంటి అపవిత్రత అయినా అంశమాత్రము ఉన్నా, ఎక్కడైతే అపవిత్రత అంశమాత్రమైనా ఉంటుందో అక్కడ పవిత్రమైన బాబా స్మృతి ఏదో, ఎటువంటిదో అది అలాగే రాజాలదు. మనసులో కూడా అపవిత్రత యొక్క అంశమునైనా కూడా సమాప్తము చేసి సంపూర్ణ స్వచ్ఛులుగా అవ్వండి. నేను పూజ్య ఆత్మను, ఈ శరీరమనే మందిరములో విరాజమానమై ఉన్నాను అన్న ఈ స్మృతి ఎల్లప్పుడూ ఉండాలి.

3. బ్రాహ్మణ జీవితపు ఆంతరిక వారసత్వమైన సదా సుఖ స్వరూపము, శాంత స్వరూపము, మనసు యొక్క సంతుష్టతలను అనుభవము చేసేందుకు మనసు యొక్క పవిత్రత అవసరము. జమ చేసుకునేందుకు విధి – మనసా–వాచా–కర్మణా పవిత్రత. పునాది పవిత్రత. సేవలలో సఫలతకు ఆధారము కూడా పవిత్రతయే. సంకల్పములు మరియు మాటలలో మరే ఇతరమైన భావములు కలిసి ఉండకూడదు. భావములో కూడా పవిత్రత, భావనలో కూడా పవిత్రత ఉండాలి.

4. బ్రహ్మాబాబాకు మరియు శివబాబాకు విశేషంగా ఇష్టమైనది పవిత్రతయే. కానీ పవిత్రత యొక్క నిర్వచనము చాలా గుహ్యమైనది. ఎక్కడైతే పవిత్రత ఉంటుందో అక్కడ నిశ్చయము, సత్యత–స్వచ్ఛత, ఇవన్నీ వచ్చేస్తాయి. కనుక నేను సంపూర్ణ నిశ్చయబుద్ధి కలిగి ఉన్నానా? సదా స్వయముతో, బాబాతో మరియు పరివారముతో లోపల–బయట సత్యంగా–స్వచ్ఛంగా ఉన్నానా? అన్నదానిని పరిశీలించుకోండి.

5. పవిత్రత యొక్క రహస్యమును ప్రాక్టికల్‌గా తీసుకురావాలి అనగా సంకల్పరూపంలో కూడా పంచ వికారాలపై విజయులుగా అవ్వటము. వ్యర్థ సంకల్పము క్రోధమును కూడా ఉత్పన్నము చేస్తుంది, కామము అనగా ఏ ఆత్మపట్ల అయినా ఒకవేళ వ్యర్థమైన దృష్టి పోతున్నట్లయితే ఆ సమయములో దానిని పవిత్రతగా భావించబడదు. కనుక ఈ వ్యర్థ సంకల్పాలను బాబా ప్రేమలో బలిహారము చేసేసెయ్యండి.

6. పవిత్రత పునాది వంటిది. పునాది యొక్క బ్రహ్మచర్య వ్రతమును ధారణ చెయ్యటము, ఇదైతే సాధారణ విషయమే కానీ ఇప్పుడు ఇంకా ముందుకు పోయినట్లయితే ఇప్పుడు చిన్ననాటి స్థితి ఉండకూడదు, ఇప్పుడైతే వానప్రస్థ స్థితిలోకి పోవాలి. నేను బ్రహ్మచారిగా అయితే ఉంటాను, పవిత్రత అయితే ఉండనే ఉంది అని కేవలము దీనికే సంతోషపడిపోకండి. ముఖ్యమైన పునాది – మీ సంకల్పములను శుద్ధముగా చెయ్యండి, జ్ఞాన స్వరూపముగా చెయ్యండి, శక్తి స్వరూపముగా చెయ్యండి.

7. పవిత్రత ద్వారా మనము ప్రకృతిని కూడా పావనంగా తయారుచేస్తాము అని బాబాతో పాటుగా మీరందరు కూడా సేవా బాధ్యతను స్వీకరించారు. కనుక ఈ సంకల్పమును పూర్తి చేసేందుకు బాప్‌దాదా దీనినే కోరుకుంటున్నారు – విశ్వములోని పిల్లలు ప్రతి ఒక్కరూ మొదట సాధనాల నుండి, వ్యక్తుల నుండి ఆకర్షణ ముక్తులుగా అవ్వాలి. సాధనాలను ఉపయోగించటము అనేది వేరే విషయము, ఆకర్షణ అనేది వేరే విషయము. ఆత్మ ఎప్పుడైతే అనుబంధాల, ప్రవృత్తుల ప్రభావము నుండి విముక్తి అవుతుందో అప్పుడే సంపూర్ణ పవిత్రత అని అంటారు.

8. ఒకవేళ పవిత్రతా నియమము దృఢంగా ఉన్నట్లయితే ఆకర్షణముక్తులుగా, ఈర్ష్య మరియు క్రోధముల నుండి కూడా ముక్తులుగా అవ్వండి. చిరచిరలాడే తత్వము కూడా ఉండకూడదు. ఇది జరగాల్సిందే అన్న లగావ్‌ను కూడా

పెట్టుకోకండి. స్వార్థము మరియు ఈర్ష్యకు వశమై ఏదైనా చెప్పినప్పుడు అది నేరవేరదు కనుక క్రోధము వచ్చేస్తుంది, కనుక పవిత్రతా స్తంభమును దృఢంగా చేసుకున్నట్లయితే ఈ స్తంభము లైట్‌హౌస్ పనిచేస్తుంది.

9. సంపూర్ణ సత్యత కూడా పవిత్రత ఆధారముపైనే ఉంటుంది. పవిత్రత లేనట్లయితే సదా సత్యత ఉండజాలదు. కేవలము కామ వికారము ఉండటమే అపవిత్రత కాదు, కానీ దాని సహచరులు ఇంకా ఉన్నారు. కనుక మహా పవిత్రత అనగా అపవిత్రత యొక్క అంశము కూడా లేకుండా ఉండటము.

10. పవిత్రతా దీపము సదా అతి శ్రేష్ఠంగా వెలుగుతూ ఉండాలి. ఏ కొంచెము కూడా అలజడిలోకి రాకూడదు, అచలము. పవిత్రతా దీపము ఎంత అచలంగా ఉంటుందో అంత సహజంగానే అందరూ బాబాను గుర్తించగలరు మరియు పవిత్రతను గురించి జయజయకారాలు జరుగుతాయి. కనుక పవిత్రత స్థిరంగా, దృఢంగా ఉందా? కదలటము లేక కదిలించటము అయితే లేదు కదా? అన్నదానిని పరిశీలించుకోండి.

11. పవిత్రత యొక్క పర్సనాలిటీని సదా ఇమర్జ్ రూపంలో ఉంచుకోండి. స్మృతియే సమర్థతకు ఆధారము. ఎక్కడ సమర్థత ఉంటుందో అక్కడ మాయ రాజాలదు. సమర్థ ఆత్మ వద్దకు మాయ రావటమనేది అసంభవము. కనుక ఎటువంటి బలహీన సంస్కారమైనా అధీనముగా అయితే చేసుకోవటము లేదు కదా అన్నదానిని పరిశీలించుకోండి.

12. పవిత్రత యొక్క లక్షణము – స్వచ్ఛత, సత్యత. మొత్తము రోజులో లేవటంలోగానీ, మాట్లాడటంలోగానీ, కూర్చోవటంలోగానీ, సేవ చెయ్యటంలోగానీ స్థూల సేవ చేసినా, సూక్ష్మ సేవ చేసినా గానీ ఒకవేళ దానిని విధిపూర్వకంగా చెయ్యనట్లయితే, విధిలో కూడా ఒకవేళ ఏ కొంచెమైనా అంతరము ఉండిపోయినట్లయితే అది కూడా స్వచ్ఛత అనగా పవిత్రత కాదు. అపవిత్రత అంటే కేవలము ఎవరికైనా దుఃఖము ఇవ్వటమనో లేక ఏదైనా పాప కర్మ చెయ్యటమనే కాదు కానీ స్వయములో సత్యత, స్వచ్ఛతలను విధిపూర్వకంగా అనుభవము చేసినట్లయితే పవిత్రంగా ఉన్నట్లు.

13. పవిత్రులుగా అవ్వండి, యోగులుగా అవ్వండి అని సద్గురువు ద్వారా జన్మించటంతోనే ఈ మహామంత్రము ప్రాప్తించింది. ఈ మహామంత్రము అన్ని ప్రాప్తులకు తాళపుచెవి. ఒకవేళ పవిత్రత లేనట్లయితే, యోగీ జీవితము లేనట్లయితే అధికారులుగా ఉన్నా కూడా అధికారపు అనుభూతిని చెయ్యలేకపోతారు. ఈ మహామంత్రమే అన్ని ఖజానాల అనుభూతికి తాళపుచెవి.

14. సంపూర్ణ పవిత్రత యొక్క నిర్వచనము చాలా శ్రేష్ఠమైనది మరియు సహజమైనది. సంపూర్ణ పవిత్రతకు కల అర్థమే – స్వప్నమాత్రము కూడా అపవిత్రత మనసు మరియు బుద్ధిని టచ్ చెయ్యకుండా ఉండటము. ఇటువంటి వారినే సత్యమైన వైష్ణవులు అని అంటారు.

15. పవిత్రత సుఖశాంతులకు తల్లిలాంటిది. ఎక్కడైతే పవిత్రత ఉంటుందో అక్కడ దుఃఖము, అశాంతులు రాజాలవు. కనుక ఇలా పరిశీలించుకోండి – సదా సుఖపు పరుపుపై చాలా హాయిగా అనగా శాంత స్వరూపములో విరాజమానమై ఉంటున్నానా? లోపల ఎందుకు, ఏమిటి మరియు ఎలా అన్న చిక్కు సమస్యలలో చిక్కుకుని ఉంటున్నానా లేక ఈ చిక్కుల నుండి దూరంగా సుఖ స్వరూపపు స్థితిలో ఉంటున్నానా?

16. ఆత్మలైన మీరు బ్రాహ్మణ జీవితములో ఎటువంటి పవిత్రులుగా అవుతారంటే శరీరమును కూడా, ప్రకృతిని కూడా పవిత్రంగా తయారుచేస్తారు. శరీరము కూడా పవిత్రమైనది కనుక ఆత్మ కూడ పవిత్రము. సంపూర్ణ పవిత్రత అనగా అపవిత్రత అనేది అంశమాత్రము కూడా లేకుండా ఉండటము ఎందుకంటే ఎంత పవిత్రత ఉంటుందో అంతగానే బ్రాహ్మణ జీవిత పర్సనాలిటీ ఉంటుంది. ఒకవేళ పవిత్రత తక్కువగా ఉన్నట్లయితే పర్సనాలిటీ కూడా తక్కువగా ఉంటుంది. ప్యూరిటీ యొక్క ఈ పర్సనాలిటీ సేవలలో కూడా సహజ సఫలతను ఇప్పిస్తుంది.